ఆంధ్రపత్రిక

317014

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 34 No. 308 MONDAY 1st MARCH 1948 వెల ఒక అణా { Founder K. Nageswara Rao

పరిశ్రమ లపన్నుభారంతగ్గింప ఇతరవస్తువులపైహెచ్చుసుంకములు

రక్షణశాఖక్రిందదాదాపురు 135 కోట్లవ్యయం

రు 48-49 భారతప్రభుత్వ ఆయవ్యయ అంచనాల్లో 26.85 కోట్లలోటు

ప్రజాభ్యుదయ కార్యక్రమాలకు హెచ్చుధనం

భారత ఆర్థికశాఖామంత్రి శ్రీ ఆర్. కె. షణ్ముఖం చెట్టిగారు భారత అధినివేశ ప్రభుత్వపు ప్రథమ వార్షిక బడ్జెటును శని వారం సాయంత్రం రాజ్యాంగపరిషత్తు సభలో ప్రతిపాదించారు. దేశీయ ఆర్థిక ఆయవ్యయాల లెక్క మాపు తాత్కాలికపు బడ్జెటును ప్రతి పాదించి ఇప్పటికి మూడుమాసాలైంది.

"జాతీయ పరిస్థితులలోనూ, వ్యక్తిగత కష్టాలలోనూ జాతులు ఎవరి సలహాకోసం ఎదురుచూచేవారో, పునర్విశ్వాసంతో తిరిగి చెప్పేవారో, అట్టి జాతిజనకుని స్తుతితో బెట్టిగా రుపన్యాసం ప్రారంభించి, "ప్రస్తుత బృహత్సమస్యను దేశం తప్పక పరిష్కరించగలద"ని దృఢవిశ్వాసం వెలిబుచ్చారు.

"సర్వవ్యాప్తమైన సంగ్రామం అనంతరం తప్పక సంభవించు ఆర్థిక కల్లోలాల్లో మునిగివున్న ప్రపంచంలో, భారతదేశం [illegible] పెద్దసమస్యలను పరిష్కరించ వలసి వచ్చిందన్నారు. అది శరణార్థుల పునరావాసం అహారోత్పత్తి, నిత్యం గుణించబోతున్న వస్తువుధరలు, కాశ్మీరులో చర్యలు మొదలయినవి.

ఆదాయాన్ని మించి ఖర్చు

ఇటి రకస్థితిలో 1948-49 ఆర్థికవత్స రపు భారతప్రభుత్వ బడ్జెటు. పన్నులన్నీ ప్రస్తుత రీతిగానే ఉన్నట్లు ఎంచినట్లయితే ఈ నూతన సంవత్సరంలో అంచనాలు వేసిన మొత్తం ఆదాయం రు 230 కోట్ల 52 లక్షలు. రెవిన్యూకి గల ఖర్చుల మొత్తం రు 257 కోట్ల 37 లక్షలు అనగా కొరవ రు 26 కోట్ల 85 లక్షలు.

ప్రస్తుత సంవత్సరం (1947-48) కొరవ రు 6 కోట్ల 52 లక్షలు. మూడుమాసాల క్రితం తాత్కాలికపు బడ్జెటులో కొరవ 24 కోట్ల 59 లక్షలు.

రక్షణశాఖ

1948-49 లో దేశరక్షణశాఖక్రింద ఖర్చు రు 121 కోట్ల 8 లక్షలు అవుతుందని అంచనా వేయబడింది ఇదిగాక దేశరక్షణకై పరికరాల నిమిత్తం పెట్టుబడి ఖర్చుల పరంగా రు 14 కోట్ల 99 లక్షలు ప్రత్యేకించబడింది.

శరణార్థుల బాధానివారణ, పునరావాస కార్యాల నిమిత్తం రు 10 కోట్ల 4 లక్షలు ప్రత్యేకించబడింది ఇదిగాక "పునరావాస ఆర్థిక పాలన" స్థాపన నిమిత్తం రు 10 కోట్లను ప్రభుత్వం పెట్టుబడి పెట్టుతుంది. జరుగుతున్న సంవత్సరంలో (1947-48) శరణార్థుల బాధా నివారణ, పునరావాసాల నిమిత్తం రు 14 కోట్ల 89 లక్షలు ఖర్చు యింది. తాత్కాలికపు బడ్జెటులో రు 22 కోట్లు ఖర్చు అయింది.

ఆహారపదార్థాలకు సబ్సిడీ

1948-49 లో ఆహారానికి సబ్సిడీల నిమిత్తం రు 19 కోట్ల 91 లక్షలు ఖర్చు అంచనా వేయబడింది. ఈ సందర్భంలో భారతదేశంలో ఆహారోత్పత్తి వృద్ధికావలసిన అవసరం వుందని మంత్రిగారు చెప్పారు.

ఆర్థిక సంఘనివేదిక ఇంకా ప్రభుత్వానికి చేరలేదు గాని, ఆ నివేదిక ఆధారంగా రు 2½ కోట్లు ఖర్చుతగ్గించవచ్చునని అంచనా వేశారు.

స్టెర్లింగ్ నిలవల ఒడంబడిక

స్వాప్రయూర్పులతో స్టెర్లింగు నిల్వలకు సంబంధించిన 1947 ఆగస్టు తాత్కాలికపు ఒడంబడికను 1948 జూన్ వరకూ కూడా అమలుపరచుటకు భారతప్రభుత్వం బ్రిటిష్ప్రభుత్వం అంగీకరించినవని మంత్రిగారు చెప్పారు. దీనిప్రకారం బ్రిటిషు ప్రభుత్వం భారతదేశం యొక్క 1 వ ఎకౌంటుకు 18 మిలియన్ల పౌనులు ఇవ్వగలదు. అయితే ఇందులో 10 మిలియన్లుమాత్రమే విదేశీ మారకాలకు అందుబాటౌతాయి.

ఆహార పదార్థాల దిగుమతివల్ల విదేశీ చలామణి చాలాభాగం ఖర్చు అవుతున్నందువల్ల దేశంలో ఆహారోత్పత్తి వృద్ధి కావలసి యున్నదన్నారు.

అభివృద్ధి ప్రణాళికలు

అభివృద్ధి ప్రణాళికలలో రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వం ఇచ్చే ధనసహాయం తగ్గించబడదు వచ్చే సం॥ (1948-49) పెట్టుబడులలో సామాన్యపు అవసరాల నిమిత్తమూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి ప్రణాళికల నిమిత్తమూ మొత్తం రు 165½ కోట్లు ఏర్పాటు చేయబడింది. మార్కెట్లో చేయవలసిన ఋణాల మొత్తం రు 150 కోట్లు అంచనా వేయబడింది. పరిస్థితులు అనుకూలంగా వుంటే ఎక్కువఋణాలు తీసుకోవచ్చును.

అధినివేశ శాసనసభలో షణ్ముఖంచెట్టిగారి ప్రతిపాదన

శ్రీ షణ్ముఖంచెట్టిగారు గాంధీమహాత్ముని సంస్మృతితో బడ్జెట్ ఉపన్యాసానికి ఉపక్రమించారు. గాంధీజీ నిర్యాణంతో "ప్రపంచం ఒక ఉత్తమాదర్శమూర్తినీ, మన జాతి తన సృష్టికర్తనీ, మనలో ప్రతిఒక్కరూ మిత్రుడు, గురువు, పథప్రదర్శకుడు అయిననాయకునీ" కోల్పోయినని చెట్టిగారన్నారు.

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన [illegible] పంజాబు దురంత సంఘటన జరిగింది. చిరనివాసంనుంచి పెకలించబడిన మన సముదాయం హృదయాంతర గాయాలకు చికిత్సగాక్, కల్లోలితమైన ఆర్థికస్థితిని సరిదిద్దడానికి ప్రభుత్వం తన శక్తులన్నీ వినియోగించింది. అయితే ప్రథమ వార్షిక ఆయవ్యయ నివేదిక ఎదుర్కొనుటకు [illegible] గోచరించదని ఆర్థికమంత్రి అన్నారు. ఇటీవల దేశంధరాతలాన్ని బద్దలు చేసి విడుగు వచ్చిపడింది.

[illegible] రాజ్యం నశించి [illegible] ధనాంలో మునిగిపోయింది: బృహత్సమస్యను భారతదేశం పరిష్కరించి శక్తి కలదని చెట్టిగారు దృఢవిశ్వాసం వెలిబుచ్చారు "[illegible] నిశ్చితమైన కలబడ చేయగలుగు విశ్వాసంతో గాంధీజీ స్వప్నాన్ని సాక్షాత్కరించేందుకు మనం రూపొందించడానికి యత్నించేయగలం" అని చెట్టిగారన్నారు.



ప్రజల జీవన వ్యయప్రమాణాలు అతిహీనంగా ఉన్నవి. మార్షల్ ప్రణాళిక అమలుకోసం పాశ్చాత్యదేశాలు నిరీక్షిస్తుండగా, ఆసియాదేశాల ఆర్థికస్థితి నానాటికి దిగజారుతున్నది.

ప్రపంచంలో 1939 మొదలు ఇంతవరకూ జనాభా దాదాపు 20 కోట్లు పెరిగిందిగాని ఆహారోత్పత్తి నూటికి 7 వంతులు తగ్గిపోయింది

భారతదేశంలో మూడు మాసాలకిందట తాత్కాలికపు ఆయవ్యయ నివేదికను సమర్పించిన తరువాత ఆర్థికస్థితిలో [illegible] కలగలేదు. శరణార్థుల రాకపోకలవల్ల కల్లో

(2 వ పేజీ చూడుడు)

వు: రాష్ట్ర వికృషిఫలితం శూన్యం

ప్రపంచ ఆర్థిక దుస్థితిని సమీక్షచేస్తూ, యుద్ధం ముగిసిన తరువాత మూడుసంవత్సరాలుగా మానవజాతి పునరావాసానికై ఐక్యరాజ్యసమితి, అనేక ప్రభుత్వం చేస్తున్న కృషి [illegible] గావుంది అన్నారు [illegible] [illegible] కేవలిగానే ప్రపం[illegible] పన్ను

అధినివేశ పార్లమెంట్లో ఆర్థికబిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: 1948 సం॥ ఏప్రిల్ 1 తేదీన ప్రారంభమగు సంవత్సరమునకు కేంద్ర ప్రభుత్వమువారి ఆర్థిక సూచనలను అమలుచేయు బిల్లును అధినివేశ పార్లమెంటులో నేడు ఆర్. కే. షణ్ముఖంచెట్టిగారు ప్రతిపాదించిరి.

ఫైనాన్సు బిల్లులో అనేక సూచనలుండుటచేత, బిల్లును సెలెక్టుకమిటీవారు పరిశీలించవలెనని తగిన సమయమున ప్రతిపాదించుట తన ఉద్దేశ్యమని శ్రీ షణ్ముఖం చెట్టిగారు ప్రకటించిరి. (అ. ప్రె.)

పాకిస్థాన్ బడ్జెట్ 10 కోట్ల 11 ల. లోటు

కరాచీ, ఫిబ్రవరి 28: పాకిస్థాన్ అధినివేశ శాసనసభలో ఆర్థికమంత్రి గులాం మహమ్మద్ ఈ సాయంత్రం 5 గంటలకు 1949-49 సంవత్సరపు బడ్జెట్ను ప్రవేశపెట్టాడు 10 కోట్ల 11 లక్షల రూపాయలు లోటు వున్నట్లు బడ్జెట్ అంచనాలు తెలియజేస్తున్నవి. ఈ అంచనాల ప్రకారం ఆదాయం 79 కోట్ల 57 లక్షలు; వ్యయం 89 కోట్ల 68 లక్షలు.

[వివరాలు 2 వ పేజీలో]

ఒరిస్సా మంత్రివర్గంలో క్రొత్తసభ్యుడు

కటకం, ఫిబ్రవరి 28: లాల్ రంజిత్ సింగ్ గారిని ఒరిస్సా మంత్రివర్గంలో ఆరవ మంత్రిగా నియమించుకున్నారు. వీరు ఈ రోజు గవర్నర్ యెదుట ప్రమాణంచేసి, అధికారం స్వీకరించారు. మంత్రులందరు హాజరైనారు. (యు. ప్రె.)

రు. 26.85 కోట్లలోటును భర్తీచేయడానికి కాఫీ, టీ, పుగాకులపై అదనపుపన్ను

భారత అధినివేశప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ షణ్ముఖంచెట్టిగారు శనివారం సాయంత్రం అధినివేశ శాసనసభలో 1948-49 ఆర్థిక సంవత్సర ఆయవ్యయ అంచనాలను ప్రతిపాదిస్తూ కొన్ని పన్నులను పెంచుటకు, కొన్ని పన్నులను తగ్గించుటకు ప్రభుత్వం నిశ్చయించినట్లు వెల్లడించారు. ఇప్పటి పన్నులు అదే ప్రకారం ఉండేపక్షంలో ప్రభుత్వానికి 230.52 కోట్ల రూపాయిల ఆదాయం రాగలదనీ, ఖర్చు 257.37 కోట్ల రూపాయిలు ఉండగలదనీ, ఆ ప్రకారం 1948-49 లో 26.85 కోట్ల రూపాయిల తరుగు ఉంటుందనీ చెప్పి ఆతరుగును ఏవిధంగా భర్తీచేయదలచిందీ వివరించారు. 1947 ఆగస్టు 15నుండి 1948 సంవత్సరం మార్చి ఆఖరువరకూ వేసిన ఆయవ్యయ అంచనాలు మొదట అనుకున్నదానికి భిన్నంగా ఉన్నవనీ, ఆదిలో 24.59 కోట్ల రూపాయిల లోటు వస్తుందనుకుంటే ఇప్పుడది 6.52 కోట్ల రూపాయిలు మాత్రమే అయిందని చెప్పారు.

పన్నుల హెచ్చింపు, రైల్వే ఆదాయంనుంచి 4.5 కోట్ల రూపాయిల జమ, ఆదాయపు పన్ను జమవేసే ఖాతామార్పువల్ల పన్నుభారం తగ్గించినా, మొదట అంచనావేసినట్లు 26.85 కోట్ల రూపాయిల తరుగుగాక, [illegible]09 కోట్ల రూపాయిల తరుగే ఉండగలదని, పాకిస్థాన్ప్రభుత్వం లోడ ఋణం [illegible] వడ్డీ సవ్యంగా చెల్లించే పక్షంలో అసలు లోటు అనేదే లేకపోవచ్చునని షణ్ముఖం చెట్టిగారు వెల్లడించారు.

వస్త్రాలపైన, చేనేతబట్టమాలుఎగుమతిపైన సుంకాలరద్దు

1948-49 వ సంవత్సరంలో ఏర్పడిన లోటును భర్తీచేయడానికి ఆర్థికమంత్రి కొన్ని క్రొత్తపన్నులను విధింప ప్రభుత్వం సంకల్పించినట్లు చెప్పారు.

లోగడ కార్పొరేషను టాక్సు రూపాయికి రెండణాలుండేది. ఇప్పుడది మూడణాలకు పెంచారు. కంపెనీ డివిడెండ్లను భారతదేశంలోనే ప్రకటించి పంచే సందర్భంలో ఈ అదనంగా వసూలు పరచే అణా తిరిగి కంపెనీలకు ఇవ్వడమౌతుంది.

మోటారుకార్లమీదవున్న ప్రస్తుతపు నూటికి 45 పన్నును 50 కి పెంచారు. బ్రిటన్నుండి దిగుమతి చేసుకునేకార్లకు మాత్రం నూటికి 7½ తక్కువగా వసూలు చేస్తారు.

మిల్లు బట్టల, నూలుపైలోగడ విధించిన ఎగుమతిసుంకానికి బదులు ఇప్పుడు మొత్తంగా బట్టపై నూటికి 25 రూపాయలకంటున సుంకం వసూలుచేస్తారు.

ఈ సుంకం చేనేతబట్టలపైనా, నూలుపైనా ఉండదు.

నానోసిగింజల ఎగుమతిపై టన్నుకు 80 రూపాయిలవంతున సుంకం విధించబడుతుంది. దుంపనూనెలపై టన్నుకు 200 రూపాయిలు, మాంగనీస్పై టన్నుకు 20 రూపాయిల ఎగుమతి సుంకం విధించుతారు.

సిగరెట్లు తత్తుల్యమైన పొగాకువస్తువులపై

(2-వ పేజీ చూడుడు)

అధినివేశ ప్రభుత్వపన్ను విధింపు విధానాన్ని వివరిస్తూ ఆర్థిక మంత్రి అభిభాషణ

ఢిల్లీ, ఫిబ్రవరి 28: స్వతంత్ర భారతప్రభుత్వపు మొట్టమొదటి పూర్తి సంవత్సరపు బడ్జెటును (1948-49 సం॥ నకు) ఖజానా మంత్రి ఆర్. కే. షణ్ముఖంచెట్టిగారు భారత అధినివేశ శాసనసభలో ప్రవేశపెట్టుచూ సుమారు 2 గంటలసేపు ఉపన్యసించిరి.

గాలులయందు ప్రేక్షకులు క్రిక్కిరిసియుండిరి. సభ్యులు సుమారుగా హాజరయి యుండిరి. చాలాపన్నులు తగ్గించబడెను. సుమారొక ఆరు క్రొత్తపన్నులు విధింపబడెను. పరిశ్రమలకు పన్నుభారము తగ్గింపబడెను. వ్యాపారలాభములపై పన్ను తగ్గింపబడెను. సూపర్ టాక్సు (అదనపు పన్ను) తగ్గింపబడెను. చిన్న కంపెనీలకు పన్నులుతగ్గింపబడెను. కొంత పరిమితిలోపలనుండే మొత్తములు అని ఆపాదిత ప్రయోజనములకై విరాళము లివ్వబడిన సొమ్ముల అట్టి మొత్తములంతదాయపు పన్నులేకుండ మినహాయించబడును. పోకచెక్కల మీద పన్ను తీసివేయబడినది

క్రొత్త పన్నులు

విదేశీ కంపెనీలకు వ్యాపార సంఘపన్నును క్రొత్తగా విధించడమైనది. మోటారుకారుల దిగుమతి సుంకము హెచ్చించడమైనది. ఇదే రీతిగా పొగాకు సామానులకు సిగరెట్లులకు దిగుమతి [illegible] [illegible] మధ్యంలో [illegible] కరమ్యేడి సిగరెట్ల మీద కూడ సిగార్ల పరిశ్రమ సుంకము క్రొత్తగా విధింపబడినది. తేయాకు, కాఫీ మీదను రబ్బరు చక్రముల మీదను తాకములతో [illegible] వస్తువుల మీదను పరిశ్రమ సుంకము హెచ్చింపబడినది నూనెగింజల మీదను [illegible] ములమీదను [illegible] మీదను ఎగుమతిసుంకము విధింపబడును. సిగరెట్ల మీద పరిశ్రమసుంకము హెచ్చింపబడును.

వ్యాపారలాభాల పన్నుతగ్గింపు

ప్రస్తుతము వ్యాపారంలో వినియోగింపబడిన పెట్టుబడి మొత్తములోనుండి నూటికి 6 వంతు గాని, మొత్తం మీద లక్ష రూపాయలుగాని (ఏది పెద్దమొత్తమైతే అది) వ్యాపార లాభములోనుండి మినహాయించి నూటికి 16 2/3 చొప్పున పన్ను వసూలు చేయబడుచున్నవి. ఇకముందు ఆ రీతిగాగాక పెట్టుబడి ద్రవ్యములో నూటికి 6 వంతు గాని లేక మొత్తంగాని రూ 2 లక్షలుగాని (ఏది పెద్దమొత్తమైతే అది) లాభాలనుండి మినహాయించి, అటు మిగిలిన మొత్తముపై నూటికి రూ 10 వంతున పన్ను విధించబడును. ఈ రీతిగా తగ్గించి విధించుటవల్ల ఇండియా ప్రభుత్వానికి రూ 2 కోట్లు ఆదాయము తగ్గును. కాని ఆదాయపు పన్నులవల్ల గవర్నమెంటుకు వచ్చే హెచ్చు వరుంబడివల్ల ఒక కోటి రూపాయిలు భర్తీ కాగలదు.

అదనపు పన్ను తగ్గింపు. కష్టార్జిత ఆదాయము రూ 1½ లక్షలు అయినవారిలను అప్రయత్నాదాయము రూ 1,20,000 అయినవారిలను అంతకు మించిన ఆదాయములనుండియే గరిష్ఠ ప్రమాణ రేటు చొప్పున ఆదాయపు పన్ను వసూలు చేయబడుచున్నది. కాని యికముందు కష్టార్జిత ఆదాయమునకుగాని, అప్రయత్నాదాయమునకుగాని రూ. 3½ లక్షల పరిమితి దాటినపిమ్మటనే గరిష్ఠప్రమాణ రేటు చొప్పున ఆదాయపుపన్ను వసూలు చేయబడును. ఈ లెక్కపద్ధతి మార్పువల్ల ఇండియా గవర్నమెంటుకు ఒకకోటి రూపాయలు వరుంబడి తగ్గును.

వ్యాపారంచేసి బాయింటు స్టాకు కంపెనీలు తమ వాటాదార్లకు పంచిపెట్టకుండా నిల్వయుంచిన లాభాలమీద విధింపబడు పన్ను రేటులో ఒక అణా తగ్గించడమైనది. ఈ తగ్గింపువల్ల గవర్నమెంటు రెవిన్యూలో రెండు కోట్లు తగ్గును. ఈ విధంగా చేయుటవల్ల వ్యాపారసంఘాలు తమ లాభములలో ఎక్కువ భాగమును తిరిగి వ్యాపారంలో పెట్టుబడి పెట్టుటకై ప్రోత్సాహం కలుగజేయబడినట్లగును.

రూ 25 వేలుగాని, అంతకు తక్కువగాని పాలిసా రాబడిగల కంపెనీలకు విధింపబడుచున్న ఇంకంటాక్సు రేటు ప్రకారము నకు తగ్గింపబడినది ఈ తగ్గింపువల్ల చిన్న వ్యాపారకంపెనీల అభివృద్ధి ద్వారా దేశము సంపత్తిగాను స్థాపించుటకు కూడా

(3-వ పేజీ చూడుడు)

"దేశ ఆదాయవ్యయాలలో సమంజస పరిస్థితి"

ఉత్పత్తిని పెంచవలసిన ఆవశ్యకత: కేంద్ర ఆర్థికమంత్రిరేడియోఉపన్యాసం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: 'మనఆదాయ, వ్యయపరిస్థితి స్వస్థముగానున్నది. మనఋణపరిస్థితి యింతకంటె బాగుగానున్నది' అని శనివారాత్రి ఆర్థికశాఖసభ్యుడు శ్రీ ఆర్. కే. షణ్ముఖంచెట్టిగారు భారతదేశ ఆదాయవ్యయపట్టిక విషయమై బ్రాడ్కాస్టు ఉపన్యాసము గావించుచు చెప్పిరి.

"లోటును భర్తీచేయుటకు సూచనలను నిర్ణయించుటలో నేను రెండు ముఖ్యవిషయములను మనసులో నుంచుకొంటిని (1) 1947-48 సం॥ పు బడ్జెటునందలి పన్నుల మూలమున పరిశ్రమలకు కలిగిన భారమును కొంతవరకు తగ్గించువిధమున పన్నులు విధించుట (2) అధికపన్నులు లేకుండ భర్తీచేయుట. రాబోవు సంవత్సరపు ఆదాయ వ్యయపట్టికలో లోటు బహుస్వల్పముగానున్నది. ఈ విధముగా లోటు బహుస్వల్పముగానుండుట లోటు బడ్జెట్లకాలమును అంతముచేసి, ఆదాయము సంతృప్తికరమగు స్థితిలో నుండునట్లు చేయ మనము గావించుచున్న ప్రయత్నములకు సూచికగానున్నది. మన ఆదాయ పరిస్థితి, వ్యయపరిస్థితి స్వస్థంగా, అనామయంగా నున్నవి. మన ఋణపరిస్థితి యింతకంటె గూడ బాగుగా నున్నది. దేశముయొక్క వస్తూత్పత్తిశక్తి గొప్పదిగా నున్నది మనకు గల సహజసంపత్తి మహత్తరమైనదిగా నున్నది. సహజసంపత్తి మనకు పుష్కలముగా కలదు. మన మనుష్యశక్తి బ్రహ్మాండమైనది. ఈ మనుష్యశక్తిని మన సహజసంపదను అభివృద్ధిచేయుట కుపయోగించిన యెడల మన ప్రజలు ఉన్నత జీవితప్రమాణములను అందుకొనునట్లు చేయగల సంపద సౌభాగ్యము దేశంలో అపారంగా సృష్టియగును. మన భవిష్యత్తు మన చేతుల లోనే యున్నది. హెచ్చుగా ఉత్పత్తి చేయుట, విశేష ధనమును కూడబెట్టుట, తన జాతీయ ప్రభుత్వమునకు న్యాయంగా చెల్లించవలసిన పన్నులన్నిటిని చెల్లించుట, తాను మిగిల్చిన ద్రవ్యమును ప్రభుత్వమునకు ఋణముగా నిచ్చుట దేశభక్తి గల ప్రతిపౌరుని కర్తవ్యమైయున్నది ఈ ఆశయములను మనము అనుసరించినచో ఉజ్జ్వలమైన మన భవిష్యత్తు మహత్తరమైనదిగా నుండునని ఆశతోను, విశ్వాసముతోను మనము ఎదురుచూడవచ్చును; ఆసియాఖండమునకు నాయకత్వము వహించవలెనను మన ఆశయము మన కర్తవ్యంత ప్రియతమైన ఆశయము సంపూర్ణముగా నెరవేరును; ప్రపంచరాజ్యములలో కూటమిలో మనకు పలుకుబడి, ప్రాబల్యము కలుగవలెనను మన ఆశయము గూడ సంపూర్ణముగా నెరవేరును." అ. ప్రె.

భారతప్రభుత్వం యుధాతథపు ఒడంబడికను పాటించలేదట

ఢిల్లీ చర్చలలో నిజాం ప్రతినిధులు చేయబోతున్న ఆరోపణలు

హైదరాబాదు, ఫిబ్రవరి 28: నిజాం ప్రధాని మీర్ లాయక్ అలీ ఆర్థిక విషయాల మంత్రి నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్, నిజాం రాజ్యాంగ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్లు, గాంధి మహాత్ముని హత్యవలన నిలిచిపోయిన సంప్రదింపులను తిరిగి సాగించేందుకు 29వ తేదీన ఢిల్లీకి బయలుదేరుతున్నారు. ఈ సంప్రదింపులలో, ఇండియా ప్రభుత్వం యుధాతథపు ఒడంబడికలను పాటించటంలేదనీ, నిజాం నవాబుతో ఇండియా గవర్నర్ జనరల్ జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలలో ఆయన భారతప్రభుత్వ తరఫు ఇచ్చిన హామీలను కూడా ఇండియాప్రభుత్వం పాటించలేదనీ, నిజాంప్రతినిధులు ప్రధానంగా ఆరోపించబోతున్నట్లు తెలుస్తున్నది.

ఆరోపణలు

నిజాం ప్రతినిధులు ఈ కింది అంశాలను ఆరోపించబోతున్నారట

(1) హైదరాబాదు అంతరంగిక భద్రత నిమిత్తం ఆయుధాలను, మందుగుండు సామగ్రిని, ఇండియా ప్రభుత్వం తక్షణం సప్లయిచేయాలి. ఇండియా ప్రభుత్వాధికారులు నిజాం ప్రభుత్వపు కోరికలలోని ఔచిత్యాన్ని, శీఘ్రంగా సప్లయిచేయవలసిన ఆవశ్యకతను గమనించక,

(2 వ పేజీ చూడుడు)

భారత ప్రభుత్వంపై నిజాం ఆరోపణలు

(1–వ పేజీ తరువాయి)

టిని నెరవేర్చనందువల్ల హైదరాబాదులో ఇప్పటికే క్లిష్టంగావున్న పరిస్థితులు [illegible]

(2) భారతీయ వర్తకులదగ్గర నిజాం ప్రభుత్వం [illegible] నిజాం సంస్థానానికి చెరకుండా ఇండియా ప్రభుత్వాధికారులు [illegible] నిజాంతో జరిపిన [illegible] ఇండియా గవర్నమెంటు [illegible] ఇది విరుద్ధంగా వున్నది.

(3) విదేశాలకువెళ్లే వ్యక్తులకు ప్రభుత్వం ఇచ్చే అనుమతిపత్రాల (పాస్‌పోర్టు) [illegible] హైదరాబాదు ప్రభుత్వం [illegible] ఇండియా ప్రభుత్వం [illegible] నిర్లక్ష్యం చేస్తున్నది

సరిహద్దులలో అశాంతి: నిజాం ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు ప్రభుత్వం సరిహద్దు ప్రాంతాలలో జరుగుతున్న అశాంతినిగురించి [illegible]

నదిబాగి గ్రామంపై గూండాల దాడి వివరాలు

[illegible]

షరీఫ్ మేయర్‌గార్లకు మద్రాసు థియేటర్లవారి విందు

[illegible]

అదనపు పన్నులు

[1–వ పేజీ తరువాయి]

ఫాక్టరీ ధరలమీద నూటికి 25 రూపాయిల పన్ను విధించవలసినది.

మోటారుకారుపైన నూటికి 33–1/3 వంతున పన్ను విధించారు. ఇప్పుడు 9 అణాలుంటే ఇకమీదట 12 అణాలవుతుంది. ఇప్పుడు 3 అణాలున్నది [illegible]

కాఫీ, టీలపై ఎక్సైజు పన్ను [illegible] ఇదివరకు 2 అణాలు [illegible] పన్ను విధించారు.

[illegible] 60 కి పెంచబడుతుంది. [illegible]

రిజిస్ట్రేషను చార్జిని 3 అణాల [illegible] పెంచారు.

వస్తులతగ్గింపు

[illegible]

పరిశ్రమలు కోల్పోనుటకు తోడ్పాటు

భారత వర్తక మండలి అధ్యక్షుని ప్రకటన

[illegible]

నిజాం సంస్థానంలో 26వ తేది రాత్రి జరిగిన విధ్వంసక చర్యలు

వాయుమార్గాన తప్ప బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయినట్లు వివరణ

బెజవాడ, ఫిబ్రవరి 28: "26వ తేదీ రాత్రి 10 గంటలు మొదలుకుని తెల్లవారి 6 గంటలవరకూ నిజాం సంస్థాన మంతటా ఒక క్రమపద్ధతిలో రైలు మార్గాలమీదా, [illegible] బెల్లీగ్రాం, [illegible] భారీయెత్తున విధ్వంసక చర్యలు జరుపబడినవి. 22 ప్రాంతాల్లో రైలుమార్గాలను ఛేదించడం, [illegible] తీగెలు తెంచడం జరిగి సంస్థానానికి మిగతా ప్రాంతాలతో సంబంధం తెగిపోయింది. రైలుమార్గాలమీదనేకాక, రోడ్లమీదకూడా విధ్వంసకచర్యలు పెద్దఎత్తున జరుగుతున్నవి. నల్లగొండజిల్లాలో [illegible] పేట–కోదాడు రోడ్డుమీద [illegible] పేటకు 3 మైళ్ల దూరానవున్న [illegible]

గంగినేనివద్ద విధ్వంసం

[illegible]

ఢిల్లీ–సికింద్రాబాద్ మార్గం బంద్

[illegible]

చెరకు ఉత్పత్తిదార్ల సమస్య

రంగాగారి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: [illegible] శ్రీ ఎన్. జి. రంగాగార్లు వ్రాశారు:

చెన్నరాష్ట్రములోని చెరకు ఉత్పత్తిదార్లు దుర్భర పరిస్థితులకు లోనగుచు [illegible] ప్రభుత్వము [illegible] నిర్ణయించుటచే [illegible]

యువకుల కర్తవ్యం

[illegible]

సిరంకుశ పాలనకు రోజులుకాపు ఇవి

పాటియాలా మహారాజుకు పట్టాభి హితవు

రాజకీయమహాసభలో ఉపన్యాసం

పాటియాలా, ఫిబ్రవరి 28: "భారతదేశానికి గత ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం వచ్చిన అనంతరకాలంలోనే 540 సంస్థానాలు [illegible] పని పూర్తి అవుతుందని ఎవరూ ఊహించి వుండరు. ఇప్పుడు తూర్పుపంజాబు [illegible]

ఢిల్లీ విమానాశ్రయంలో సుంకాల పద్ధతులు

[illegible]

పుదరాసు బడ్జటు చర్చ

ముస్లిముల కినుక

మద్రాసు, ఫిబ్రవరి 29: నిన్న అసెంబ్లీలో ముఖ్యమంత్రి [illegible] ప్రవేశపెట్టిన బడ్జటుపై చర్చ కొనసాగెను. [illegible] ప్రభుత్వంవారు [illegible] నిర్వహించాలని సూచించిరి. [illegible]

అల్పసంఖ్యాకవర్గ –హోంమంత్రి

[illegible]

స్వతంత్ర పఠానిస్థాన్

'డాన్'లో గఫర్‌ఖాన్ ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 28: [illegible] పాకిస్తాను [illegible] స్వతంత్ర [illegible]

పాకిస్తాన్‌లో కాంగ్రెస్ కార్యాలయం సోదా

[illegible]

అ. భా. కమ్యూనిస్టు కార్యాలయం సోదా

[illegible]

అజ్మీర్ జైలునుంచి 32 డిటెన్యూల విడుదల

[illegible]

పాలస్తీనాలో యూదులపై అరబ్ మూకల ముట్టడి

[illegible]

మధ్యఇండియా: రాజపుత్రస్థాన సంస్థానాలు

అజ్మీర్ మేర్వార్ కాంగ్రెస్ తీర్మానం

[illegible]

పాకిస్థాన్ ఆయవ్యయ అంచనాలలో 10 కోట్లకు పైగా లోటు

రైలుఛార్జీల హెచ్చింపు: కార్డుధర 3 కానీలు

విక్రయం పన్నును కేంద్రప్రభుత్వమే విధించడానికి నిర్ణయం

కరాచీ, ఫిబ్రవరి 28: పాకిస్థాన్ ఆర్థిక శాఖామంత్రి ఘులామ్ మహమ్మద్ డొమినియన్ పార్లమెంటులో ఇవాళ సాయంత్రం పాకిస్థాన్ ప్రథమ బడ్జెటును నివేదిస్తూ 1948 49 ఆయవ్యయ అంచనాలలో 10 కోట్ల 11 లక్షల రూపాయల లోటు వచ్చిందని వెల్లడించాడు. వర్తమాన సంవత్సరానికి అనగా 1947 ఆగస్టు 15 నుంచి 1948 మే 31 వ తేదీవరకూ 23 కోట్ల 41 లక్షల రూ. లోటు వస్తుందని అంచనా వేయబడింది ఆగస్టు 15 నుంచి మే 31 వ తేదీ వరకూ, రైళ్వేల మీద రూ 150 లక్షలు నష్టం వస్తుందనీ, వచ్చే సంవత్సరం కొద్దిగా లాభం మిగలవచ్చుననీ ఆర్థికశాఖామంత్రి చెప్పాడు

1947-48 వ సంవత్సరపు బడ్జెటు సంక్షిప్త స్వరూపం ఇది:—

ఆదాయం:

ప్రధాన పద్దులక్రింద వచ్చే ఆదాయం—17 కోట్ల 87 లక్షలు. రైళ్వేలు, తంతి తపాలాలు—20 కోట్ల 10 లక్షలు. చిల్లర పద్దులు—5 కోట్ల 32 లక్షలు

[illegible]

చేసుకోవలసిన వస్తు లేవి? రాష్ట్రప్రభుత్వాలకు వదలి వేయవలసిన పద్దు లేవి అన్నది నూతన పరిస్థితులకు అనుగుణంగా పునర్నిర్ణయించవలసి వుంటుంది

దేశాభివృద్ధికి మార్గములను సూచించగలందులకై ఒక డెవలప్మెంటు బోర్డును, ఒక ప్లానింగ్ సలహాసంఘాన్ని నియమించదలచాము. పాకిస్థాన్‌లో ఎక్కడెక్కడ ఏ ఖనిజములు వున్నదీ, సర్వే చేయడానికి సత్వరమే ఏర్పాట్లు జరుగుతవి.

పరిశ్రమలకు ఆర్థికంగా సహాయపడడానికి ఒక పారిశ్రామిక ఋణసహాయ సంస్థను నెలకొల్పదలచాము.

పరిశ్రమలను జాతీయమొనర్చడం విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వం మధ్యే మార్గం అవలంబించదలచింది.

రాజ్యముయొక్క రక్షణకు అవసరమైన ప్రధానపరిశ్రమలు మాత్రమే ప్రభుత్వపరం చేయబడతవి. కొన్ని పరిశ్రమలను పారిశ్రామికులు ప్రభుత్వమూ కలిసి జాయింటుగా నిర్వహిస్తవి [illegible]

దలచిన కొత్త పన్నుల గురించి ప్రస్తావిస్తూ, పాకిస్థాన్ ఆర్థికశాఖామంత్రి ఇలా అన్నాడు:

ఆదాయపుపన్ను, సూపర్ టాక్సు రేట్లను మాత్రం మార్చదలచలేదు.

మొదటి 5 ఏళ్ళలో ఈ పాకిస్థాన్‌లో నూతనంగా స్థాపించబడే పరిశ్రమలపై లాభాలమీద ఒక నిర్ణీత పరిమితివరకూ ప్రత్యేకపన్ను లేవీ విధించబడవు. పెట్టుబడి పెట్టిన ధనంలో నూరింట 5 వంతుల కన్న హెచ్చుగా వచ్చిన లాభాలమీదనే పన్నులు వేయబడతవి; అంతకు ఎక్కువ లాభాలమీద ప్రత్యేక పన్ను లేవీ విధించబడవు. ప్రత్యేక పన్నులద్వారా ఆదాయం అభివృద్ధిచేసుకొనే అవకాశం ప్రస్తుతం లేదు.

1948-49 అంచనాలలో కనిపిస్తున్న 10 కోట్ల 11 లక్షల లోటును తీర్చడానికి ఇతర ఉపాయాలు అవలంబించవలసి ఉన్నది. వచ్చే రెండేళ్ళపాటు, విక్రయపు పన్ను మీద వచ్చే ఆదాయాన్ని కేంద్రప్రభుత్వమే వినియోగపెట్టుకోనివ్వడానికి రాష్ట్రప్రభుత్వాలు అంగీకరించినవి ఈ ఆదాయంలో రాష్ట్రాలకు కొంతభాగం పంచి ఇవ్వడం అవుతుంది ప్రస్తుతచట్టంలో తగినమార్పు చేర్పులుచేసి త్వరలోనే ఒక కేంద్ర విక్రయపు పన్ను బిల్లును శాసనసభలో ప్రతిపాదించడం అవుతుంది ఈ పన్నుమీద 875 లక్షల నికరాదాయం కేంద్ర ప్రభుత్వానికి రాగలదని అంచనా వేయబడింది

ఎగుమతి సుంకాలు

[illegible]

రష్యా ఫిన్లెండు సైనిక ఒడంబడిక

ఫిన్నిష్‌వర్గాల సుముఖత

హెల్సింకి, ఫిబ్రవరి 28: రష్యా ఫిన్లెండుల పరస్పర సైనికసహాయ సంధిని చేసుకోవాలని మార్షల్ స్టాలిన్ చేసిన సూచన పట్ల, ఫిన్నిష్ రాజకీయపక్షాలలో చాలవరకు సుముఖంగా వున్నట్లు రాయిటర్ విలేఖరికి తెలుస్తున్నది. ఫిన్లెండ్ అధ్యక్షుడు పాసికివిస్కి మంత్రివర్గంతో గతరాత్రి ఈ అంశాన్ని చర్చించాడు.

22 వ తేదీన ఫిన్లెండ్ అధ్యక్షునికి మార్షల్ స్టాలిన్ అందచేసిన ఉత్తరాన్ని శుక్రవారం రాత్రి మాస్కో రేడియో ప్రకటించింది: "మన ఉభయదేశాల పరస్పర సంబంధ బాంధవ్యాలను పటిష్ఠపరచి, శాంతి భద్రతలు స్థిరంగావుండేటట్లు ఏర్పాట్లు చేసే వుద్దేశంతో సోవియట్ ప్రభుత్వం, ఉభయదేశాలు పరస్పర సైన్యసహాయ మైత్రిని చేసుకోవాలని ప్రతిపాదిస్తున్నది. ఈఒడంబడిక సోవియట్ యూనియన్‌తో హంగరీ, రుమేనియాలు చేసుకున్న ఒడంబడికలను పోలివుండాలని సోవియట్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. దీనికి ఫిన్లెండుకేమీ అభ్యంతరం లేకపోతే ఒడంబడికను చేసుకునే నిమిత్తం ఫిన్లెండ్ ప్రభుత్వం ఒక సంప్రదింపుల సంఘాన్ని సోవియట్ యూనియన్‌కు పంపవలసినదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ ఫిన్లెండులోనే సంప్రదింపులు జరగాలని మీకు తోచినట్లయితే, సోవియట్ ప్రభుత్వమే హెల్సింకికి తన ప్రతినిధివర్గాన్ని పంపుతుంది. విధేయుడు స్టాలిన్ సోవియట్ యూనియన్ మంత్రివర్గాధ్యక్షుడు."

రైల్వే ధాన్యపుసాపుల నిర్వహణ

[illegible]

ప్రభుత్వ పన్ను విధాన వివరణ

(1-వ పేజీ తరువాయి)

[illegible]గలవు. ఈ తగ్గింపువల్ల గవర్నమెంటుకు వరుంబడి రూ. 12 లక్షలు తగ్గును.

దానధర్మములు చేసిన మొత్తాలకు ఆదాయపుపన్ను లేదు ఏయే రకములైన సంస్థలకు దానధర్మములు చేసిన యెడల అట్టి మొత్తములకు ఇన్‌కంటాక్సు ఉండదో ఆయారకముల సంస్థల జాబితా తయారు చేయబడి ప్రకటింపబడును. అయితే వ్యాపారికంపెనీవద్దనుంచి యెంత మొత్తమునకు ఆదాయపు పన్ను వసూలు చేయబడునో ఆ మొత్తములో నూటికి 5 వంతుకంటె అట్టి దానధర్మముల విరాళ మొత్తము మించియుండరాదు. ప్రత్యేక వర్తకులు అసాముల విషయములో అట్టి దానధర్మముల మొత్తము రూ. 2½ లక్షలు మించియుండరాదు. ఈ మార్పువల్ల గవర్నమెంటుకు వరుంబడిలో రూ 75 లక్షలు తగును.

ఆస్తిమీద మూల్యనిర్ణయం పన్నులు చెల్లించవలసిన అగత్యములేకుండా చేయడమగును. ఇందువల్ల గవర్నమెంటుకు రూ. 75 లక్షలు వరుంబడితగ్గును.

పన్ను హెచ్చింపులు

విదేశీ కంపెనీలకు పన్ను రెండణాల రేటునుండి మూడణాల రేటుకు హెచ్చింపడమైనది. భారతదేశంలోనే తమ లాభాలను పంచిపెట్టెడి విదేశీయ కంపెనీలకు ఒక అణా చొ॥ తిరిగి మరలా యివ్వబడును. ఈ మార్పువల్ల ఇండియా గవర్నమెంటుకు రూ 2 కోట్లు హెచ్చు వరమానముండును.

పై రీతిగా ఆదాయపు పన్నులలో [illegible]

నరుకులపై పన్నుల తగ్గింపులు

కొత్త ఎగుమతి సుంకములు

దిగుమతి సుంకముల హెచ్చింపు

రైలురేట్లు హెచ్చింపు

[illegible]

దానిని ఈ సమావేశములో ప్రతిపాదించుచున్నను ఈ పన్నువల్ల ఆదాయము రాష్ట్రప్రభుత్వాలకు చేరును. రాష్ట్రప్రభుత్వాలకు ఈ విధంగా కొంత ఆదాయములభించి ధనసమృద్ధి కలిగే యెడల రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వము యివ్వవలసిన ధనసహాయము తగ్గగలదు. ఇట్టి వారసత్వపు పన్నులలో అధికమైన కిమ్మతుగల ఎస్టేట్లకు అదనపు పన్ను కొంత వసూలు చేస్తారు. యీ అదనపు పన్నుమాత్రం కేంద్రప్రభుత్వానికి చెందగలదు.

ఇండియా గవర్నమెంటు వారికి రూ 2,231 కోట్ల అప్పు కలదు. ఇది వడ్డీరేటు [illegible] 1,237 కోట్లు కలవు. ఇదిగాక మరొక రూ 180 కోట్ల ద్రవ్యం పెట్టుబడుల రూపంలో ఉంది. కాబట్టి రు. 864 కోట్ల అప్పు మాత్రం రొఖ్ఖంగా అదనంగా ఉంది. ఈ లెక్కలు రమారమిగా తయారైనవి. పాకిస్తాను ప్రభుత్వం ఇండియా గవర్నమెంటుకు యివ్వవలసిన అప్పు మొత్తం ఇంకా లెక్కకట్టలేదు. ప్రభుత్వ ఋణము జాతీయాదాయములో సగము మాత్రమే అయియున్నది.

పన్నువిధానం విమర్శ

ప్రభుత్వపన్ను విధిపు విధానాన్ని విమర్శిస్తూ అర్థికమంత్రి షణ్ముఖం చెట్టిగారిలా చెప్పారు:

1947-48 వ సంవత్సరములో పన్ను విధింపు ప్రమాణం, డబ్బు నిలవ చేసుకోవాలనీ, తిరిగి ధనాన్ని పరిశ్రమలపై పెట్టించాలనే అభిలాష లేకుండా చేసిందని తీవ్ర విమర్శలు ప్రబలినవి. క్రిందటి మారు తాత్కాలిక బడ్జెట్ ను ప్రతిపాదించే సమయంలో ప్రస్తుత పన్ను విధింపు పద్ధతుల పరిశీలించి [illegible]

వగా ఉన్నదని గాని, మా మూలు ప్రజలపన్ను భారం తీరాయింపుగా ఉన్నదని ఎవ్వరూ అనజాలరు.

"నేటి ద్రవ్యోల్బణ పరిస్థితులలో ఆదాయానికి ఖర్చుకూ ఉన్న తేడాను సాధ్యమైనంతవరకు తగ్గించవలసి ఉండును.

"ఇప్పటి రైతువారిపలో ఆదాయాన్ని వృద్ధిచేయవలసిఉంది. అదనపు పన్నులను విధించుటలో ఆ భారం సామాన్య పేద ప్రజలపై వీలైనంత తక్కువగా పడేటట్లు చూడవలసిఉంది."

అదనపు ఆదాయాన్ని సంపాదించేందుకు తన ప్రతిపాదనలను వివరించడానికి పూర్వం రానున్న తరుగు 10 కోట్ల రూపాయలను తగ్గించగల భారతామార్గాలు [illegible] 'అడ్వాన్సు' ఆదాయపుపన్ను డిపాజిటుగా ఉంటున్నవి. అలాగాక ఇకనుంచీ ఈ అడ్వాన్సు చెల్లింపును నేరుగా ఆదాయానికే జమ వేయడమవుతుంది. ఈమార్పువల్ల రాష్ట్రాలకు ఆదాయపు పన్ను నుండి చెల్లించే భాగాల్లో మార్పేమీ రాదు.

"విదేశాల సాధ్యాలు మన కిప్పుడు చాలా తక్కువగా ఉన్నవి. అయినా మనం ఆహారధాన్యాలను ఇంకా ఎక్కువగానే బయట కొంటూ ఉండవలసి వస్తోంది. అందువల్ల దిగుమతి సుంకముల విధింపువల్ల సంక్రమించు మొత్తం ఎక్కువైనా మన విదేశీచలామణి సౌకర్యాలు [illegible]

[illegible]

హైదరాబాదు రక్షణ నిబంధనలక్రింద ఉత్తర్వు

[illegible]

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: కాశ్మీర్ ప్రభుత్వాధిపతి షేక్ అబ్దుల్లా ఇండియన్ మిలిటరీ ఆసుపత్రి నిన్న దర్శించి, గాయపడిన సైనికులతో ముచ్చటించి, వారికి పండ్లు, సిగరెట్లుఇచ్చి పరామర్శచేశాడు.

బర్మా తీర్మానం అంగీకరించబడెను

బర్మా ప్రభుత్వానికి రాష్ట్ర అసెంబ్లీ సూచన

మదరాసు, ఫిబ్రవరి 29: నిన్న భోజన విరామానంతరం అసెంబ్లీ తిరిగి సమావేశమైనప్పుడు శ్రీ భోగరాజు పట్టాభిరామయ్యగారు తన ప్రసంగం సాగించుటకు కోరగా సభలో కోరం లేనందున స్పీకరు ఆయన ప్రసంగమును ఆపిరి. ఆపైని గంట మ్రోగించినందున సభ్యుల కనీసం సంఖ్య చేకూరినది. శ్రీ పట్టాభిరామయ్యగారు అతరువాత ఉపన్యాసం సాగించినారు. బర్మా దేశం అభ్యుదయమును పెంపొందించవలెనని అక్కడి ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలను మనం ఖండింప కూడదనియు, మనదేశీయుల హక్కులను కాపాడుటకు ఎంతవరకు సమాధాన మార్గమున చేయగలిగిన్ని కార్యము సాధించవచ్చునన్నే విషయమే మనం ఆలోచించి అనుసరించవలసినదని శ్రీ పట్టాభిరామయ్యగారు పలికిరి.

సలాంగారు యీ విషయం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదిగాని రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినది కాదనిరి. ప్రజాపరిషత్తులో మన భారతీయులు 10 మంది యున్నారనియు బర్మాలోని భారతీయుల సమస్యను ప్రజాపరిషత్తు చర్చించి నిర్ణయించడం మంచిదనిరి. మదరాసు ప్రభుత్వం జమీందారీలరద్దు చట్టం చేసిన తరువాత యెంత నష్టపరిహారం జమీందారులకు ఏ సమయంలో యిస్తారనే సంగతి నిర్ధారణగా తెలుపకున్నారు. మన రాజధానిలో జమీందారులకు యీ విధంగా సరియైన పరిహారం యివ్వని శాసనము ప్రభుత్వంవారు చేయదలచియున్నపుడు ఏ రీతిని మనము బర్మా ప్రభుత్వం వారి శాసనములను అధిక్షేపింపగలమని సలాంగారు ప్రశ్నించిరి.

డా॥ సుబ్రహ్మణ్యంగారు తీర్మానమును బలపరచుచు, భారతీయులు ఆస్తులు విడిచి బర్మానుండి వచ్చిన పిదప, అక్కడనున్న ఆస్తులన్నీ తగలబడినవనియు, లక్షాధికారులుగ నున్నవారు మన దేశంలో భిక్షాధికారులుగ నున్నందున, తిరిగి వారి ఆస్తులు వారు సంపాదించుకొనుటకు అవకాశం వుండాలికాని, స్వాతంత్ర్యం వచ్చిన మరునాడే బర్మా యిట్లు శాసించుట చాల అన్యాయమనియు చెప్పిరి.

పి. వెంకటేశ్వర్లుగారు తీర్మానమును వ్యతిరేకించుచు, ఈ సభవారు గావించిన చట్టాలవంటివే బర్మావారు చేస్తున్నారని చెప్పి, 1946-47 సంవత్సరాలందు గావించిన మదరాసు చట్టములందు లోపములను సూచించిరి. లక్షలకొలదిగానున్న బర్మావారి శ్రేయముకొరకు గావించిన శాసనములు, కొద్దిమంది నాటుకోటి చెట్టిలకు నష్టం వచ్చుచున్నందున మనం ఎదిరించరాదనిరి.

శ్రీ గుంటూరు నరసింహారావుగారు, యీ తీర్మానం చాల అవసరమనియు, భూస్వాములను ఆస్తులు విడుచుకొనమని నిర్బంధించుట బర్మాలో భారతీయులకు చాలా నష్టం కలిగించును. 3000 లక్షల ఎకరాలు మన వర్తకులు సాగుచేసి అభివృద్ధి చేసిరి. కనుక వారిని నష్టపెట్టరాదు. బర్మాలోగూడ ఇండియా ప్రభుత్వ ప్రతినిధిని నియమించి, అచటి దాక్షిణాత్యులకు నష్టం రాకుండా కాపాడాలనిరి.

జి. రాజమన్నారు చెట్టిగారు, ఇండియా సైన్యాల సహాయంవల్లనే బర్మీయులు యింతకాలం బ్రిటిషువారి చంకల్లో నుండినారనిరి. ఇపుడు బర్మా మనకన్న ఎక్కువ స్వాతంత్ర్యం గడించి, బ్రిటిషు సామ్రాజ్యంనుండి విడబడి కూడ వుండి కనుక, వారి నాక్షేపించుచు యిట్లు తీర్మానించరాదనియు, మనవారికి నష్టం వచ్చిన వారు విన్నవించుకోవచ్చునని, కాన తీర్మానాన్ని బలపరచలేననిరి. బర్మీయులతో పరిసమానంగ మనవారిని చూడమని కోరవచ్చుననిరి.

చిన్న భాషింగారు, బర్మీయులు విశ్వాసరాహిత్యం కనపరచిరనిరి. స్వాతంత్ర్యం జాతీయత పేరున ఎన్నో అన్యాయాలు జరుగుచున్నవి. ఇండియాకు బాకీయున్న బుణం బర్మా యింకా తీర్చకుండా, బిత్తర్యం ఎక్కువ ... అమ్ముచున్నారు. అని తీర్మానాన్ని బలపరచిరి.

మల్లికార్జున రావుగారు, లక్షలకొలది భారతీయులు యిప్పటికి బర్మా పోతున్నారనియు, అట్టి వారికి బర్మాలో అవమానం నష్టం కాకుండుటకు తీర్మానం యిక్కడ చేయాలిగని, కొద్దిమంది ధనికులకొరకు తీర్మానించి బర్మా-ఇండియాల సఖ్యత చెడే తీర్మానాలు చేయరాదనిరి!

అన్యరుగారు యీ ప్రభుత్వంతో అతి బుద్ధికుశలతగల మంత్రి భక్తవత్సలంగారు రాయబారాలతో యిటువంటి వ్యవహారాలు పరిష్కరించుకోక, అన్ని పార్టీల అభిప్రాయం ప్రకటింపబడి ఏకాభిప్రాయం లేదని బయటపెట్టుటకు అవకాశమిచ్చు యీ తీర్మానం ఎందుకు తెచ్చిరాయని సందేహం కలుగుచున్నదనిరి.

ఆ. కామేశ్వరరావుగారు యీ తీర్మానమును అంగీకరించజాలమనిరి. ఇట్లా తీర్మానించుటకన్న, కాంగ్రెసు అధికారులు ... ఈ తీర్మానం సభకు చాల అవమానకరమయినదనిరి. సోమలింగంగారు తాను బలపరచజాలననిరి.

మహబూబు అలీబేగుగారు సులయిన పరిష్కారం ఆమోదయోగ్యమైన అర్జీ పెట్టుటం మాత్రం అమలులో పెట్టగలదని బర్మాను కోరుటమాత్రం సూచించబడిన యీ తీర్మానానికి, కొందరు సభ్యులెందుకంత ఆగ్రహపడాలో తెలియకున్నదనిరి. బర్మా ప్రభుత్వ స్వాతంత్ర్యాన్ని ఏవిధా యీ తీర్మానం శంకించలేదనిరి.

వి. రాఘవయ్యగారు, మనకు స్వాతంత్ర్యం కొద్దినెలల కిందటనే వచ్చింది. బర్మాకు యిటీవలనే వచ్చింది. బర్మా ప్రభుత్వాన్ని ఒకరీతిగా శాసనం చేయరాదని ఎవ్వరూ చెప్పలేకపోయాగలమనిరి. మన మాట వినేటంత తెలివితక్కువవారు కారు బర్మావారు. వారు మనకన్న మంచివారే. స్వాతంత్ర్యం రాకముందే నాయకులను పంపుకున్నారు, మనం స్వాతంత్ర్యం వచ్చినాక పంపుకున్నాం. కోటు-పని చేసుకున్న చెట్టీగారుల కొరకు, యీ సభా గౌరవమునకు భంగకరమయిన తీర్మానం చేయరాదనిరి. బర్మాలను మనసిపాయిలు జపానునుండి రక్షించిరని అనర్గళంగా బ్రిటిషువారు కూలిసైన్యాలచేత ఆ పని చేయించిరి, మనమెందరమనిరి.

ఎస్. ఎస్. వరదాచారిగారు తీర్మానమును బలపరచిరి.

డా॥ పి. సుబ్బరాయనుగారు, యీ తీర్మానం యింతచర్చకు కారణమగునని కోరేదనిరి. బర్మాకు సంపూర్ణ స్వాతంత్ర్యం మనకన్నా ముందు వచ్చినందుకు సంతోషమే కాని. అక్కడున్న మన దేశీయుల హక్కులను కాపాడుట మనవిధి. సలాంగారు, యీ రాష్ట్రంలో జమీందారీలు తీసుకోవడం గూర్చి చెప్పిరి. బాబాభాయిగారు చెప్పినట్లు, యీ దేశంలో మనవారి ఆస్తి తీసుకోవచ్చు, కాని మనవారి ఆస్తులను పైదేశాలవారు తీసుకోకుండా కాపాడుకుంటే, అవి మనదేశీయులకు మన ప్రభుత్వానికి మిగలవచ్చును. ఈ తీర్మానం దేశీయులందరి లాభంకొరకు దేశంకొరకు సూచించినది కాని, ఏ ఒక్క ధనికవర్గానికి కాదని చెప్పిరి. రాజకుటుంబీకులు, బర్మా చట్టాలు నిలిపివేయుంచమన్నాము. బర్మాలో మంచి సమర్థుడు ముస్లిము డా॥ రవూఫ్ గారు రాయబారిగా నున్నారు. అతను ముస్లిమైనా భారతీయులందరి ప్రాతినిధ్యం వహించగలడనిరి.

భక్తవత్సలంగారు చర్చకు బదులుచెప్పుచు అందరి అభిప్రాయాలు ఇండియా ప్రభుత్వానికి పంపుతాంగాని, బర్మాకు పంపమనియు, యీ తీర్మానంలో బర్మా శాసనాల మంచి చెడ్డలను చర్చించలేదని చెప్పి, తీర్మానం అంగీకరింప గోరిరి. తీర్మానం అంగీకరించబడెను.

రాయలసీమ ఆయుర్వేద వైద్యమహాసభ తీర్మానములు

కడప, ఫిబ్రవరి 27: ఈ మధ్య నిచ్చట జరిగిన ఆయుర్వేద మహాసభలో ఈ దిగువ తీర్మానములు చేసిరి.

మహాత్మాగాంధీ అకస్మికమరణమునకు విచారము వెలిబుచ్చుచూ, వారి ఆత్మశాంతికి పరమేశ్వరుని ప్రార్థించుచున్నారు.

అరాచకమును వ్యాపింప చేయుచూ, ప్రజాప్రభుత్వ పథమును అడ్డగించుచున్న అంతర్జాతీయ కల్లోలముల నణచివేసి, దుష్ఫలం రాకుండా, ప్రజారోగ్య పరిపాలనమును చేయునట్లుగా చెన్నరాష్ట్ర ప్రభుత్వమువారిని కోరడమైనది.

రాయలసీమలో ఒక ఆయుర్వేదకళాశాలను యేర్పాటుచేయుటకు శ్రీ పుష్పగిరి పీఠాధిపతులను ప్రార్థించుచూ, వారితో సంప్రతించి, యీ కార్యక్రమము నిర్వహించుటకు సగురు సభ్యులతో ఒక ఉపసంఘమును నియమించిరి.

అపవాదివైద్యముల నిషేధము తొలగించుటకు, ప్రభుత్వముతో, సంప్రతింపులు జరుపు నిమిత్తము ఒక రాయబార వర్గమును, నిర్ణయించిరి.

సెంట్రల్ బోర్డు ఆఫ్ యిండియన్ మెడిసన్ (మద్రాసు)లో రాయలసీమకు జిల్లాల ననుసరించి ఆయిదవభాగం సీట్లను ప్రత్యేకింపవలసినదిగా, ప్రభుత్వమును కోరిరి.

గ్రామ పారిశుధ్య సంఘములయందు యల్. యం. పి. యల్. ఐ. యం.లతో పాటు ఆయుర్వేదవైద్యులకు ఆయుర్వేద పద్ధతుల ననుసరించి, శానిటరీ ట్రైయినింగు యిప్పించవలెననియు, యీ ట్రైయినింగు అయిన ఆయుర్వేద వైద్యులకు ఉద్యోగము లిప్పించు యేర్పాట్లు చేయవలయుననియు ప్రభుత్వమువారిని కోరడమైనది

రాయలసీమలో కనీసమయిదు గ్రామములకొక సర్కారు ఆయుర్వేద వైద్యశాలను యేర్పాటు చేయించవలెనని ప్రభుత్వము వారిని కోరడమైనది.

రాయలసీమలో జిల్లాకొక ఆయుర్వేద విద్యాలయమును, అందు తెలుగు సంస్కృతములయందు, శిక్షణవిధానమును యేర్పాటు చేయించవలెనని ఆయుర్వేద సంఘము ... పరిశీలించి, ఓషధులు ... వనరులు విరివిగా రాయలసీమయందు లభించుచున్నవి గనుక ప్రభుత్వమువారు స్థాపించబోవు ఆయుర్వేద కేంద్ర ఔషధ కర్మాగారమును, రాయలసీమలోని కడప కర్నూలు, బళ్లారి జిల్లాలయందు స్థాపించవలయుననియూ, అక్రమముగా స్థాపించు సంస్థలకు ప్రభుత్వ పరిశ్రమల నిర్వాహణ శాఖామూలముగా ద్రవ్యసహాయము చేయించవలయుననియూ, కోరడమైనది.

ఆశ్రమ పద్ధతులతో, ఆయుర్వేద విద్యాలయము చికిత్సాలయము యేర్పాటుచేసి ఆయుర్వేద శాస్త్రచికిత్సా పద్ధతులను, తెలియచేయుచూ, విద్యార్థి నిత్యాసములను, తయారుచేయుటకును, జీవసాధనలకు ఆరోగ్యకర వసతులను కల్పించుటకును ఒక ఆయుర్వేదాశ్రమమును, నిర్మించుటకు కడప పురమునందు, 5 యకరముల భూమిని దానపూర్వకముగా, నొసంగుటకు లిఖిత రూపకముగ మహాసభలో వాగ్దానముచేసిన ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ గడియారం వెంకట సుబ్బయ్యగారిని, ప్రశంసించుచూ త్వరలో యీ కార్యక్రమమును రూపొందింప చేయుటకు పనిచేయవలసినదిగా అధ్యక్షు కార్యదర్శులను కోరడమైనది.

'అర్చకుల స్వత్వములకు భంగము కలుగరాదు'

ప్రభుత్వ కర్తవ్యము నిర్దేశిస్తూ బోధానంద మహర్షి హెచ్చరిక

చెన్నరాష్ట్ర అర్చక మహాసభలో ఉపన్యాసము

చెన్నపట్నము, ఫిబ్రవరి 28 : "పర్యాటా వాపనలు ఆకసమువరకు పర్వినకాలమున, స్వాతంత్ర్యమునకు సంగ్రామ రంగము తయారగుచున్న ఈ ఇరువదవ శతాబ్దిని, ... [illegible]

కయి ఏర్పడిన పొలాలు మనపై తీసికొన్న వంతు. అయితే, ఇంచుక వివేకము లేక ... [illegible]

అర్చకులకు రెవెన్యూమంత్రి హామీ

స్వాగతోపన్యాసము

శీఘ్రప్రయాణ సౌకర్యాభివృద్ధి

కె. ఎం. మున్షీ అభిప్రాయము

హైదరాబాద్, ఫిబ్రవరి 28 : "ఈ రోజుల్లో అన్ని దేశాల ధనిష్టత్వం, ముఖ్యంగా భారతదేశంవంటి పెద్ద దేశాల ధనిష్టత్వం, ఆ దేశపు విమాన ప్రయాణ సౌకర్యాలను అభివృద్ధి చేయటంమీద ఆధారపడి వుంటుంది. ఈ రోజుల్లో అన్నిటికన్నా శీఘ్రగమనానికి ఎక్కువ ప్రాముఖ్యత ఉన్నది. అందులోనూ ఇంత గొప్ప వైశాల్యంగల దేశంలో వివిధ ప్రాంతాలను విమానాల ద్వారా కలపటం అవశ్యకం." అని హైదరాబాద్‌లో ఇండియా ఏజంట్ జనరల్ ... [illegible]

సినీ ఉద్యోగులకు హెచ్చరిక

షణ్ముఖం చెట్టిగారి ప్రతిపాదన

[1-వ పేజీ తరువాయి]

లపై లోయిన ఆర్థిక పరిస్థితి ఇంకా చక్కబడలేదు. ... [illegible]

చెన్నరాష్ట్రంలో ఆహార పరిస్థితి

న్యాయాధ్యక్షత కారణం

అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి ఋణం

రాంకు బ్యాంకింగ్ వ్యవహారాలు 1948 సెప్టెంబరు 30 తో ముగియగలవు.

1947-48 ఆర్థిక స్థితిని వివరిస్తూ ... రు. 6 కోట్ల 52 లక్షల ... [illegible]

1948-49 ఆర్థిక పరిస్థితి

1948-49 ఆర్థికస్థితిని వివరిస్తూ ... [illegible]

ఆదాయం వివరాలు

రెవిన్యూకింద ఆదాయాలు : రవాణా సుంకాలపైన రు 81 కోట్ల 75 లక్షలు ... రు 34 కోట్లు ... [illegible]

ఖర్చు వైపు

రాష్ట్రాలకు సహాయం తగ్గదు

రాష్ట్రాలలో యుద్ధానంతర ప్రణాళికల నిమిత్తం ఇచ్చు ధనసహాయం తగ్గించబడదు. దేశ విభజన అనంతరం రాష్ట్రాలకిచ్చిన ధనసహాయం 1947-48 లో మొత్తం రు 170 కోట్లు ను 180 కోట్లమధ్య ఉంటుంది.

అయితే ఇకనుంచి రాష్ట్రాలకు సహాయ ధన మొత్తాలను ఈ ప్రణాళికలపై నఖర్చుపెట్టగలిగి వుంటుంది ... మొత్తం అభివృద్ధి ప్రణాళికల నిమిత్తం ఈ సంవత్సరం (1947-48) రు. 70 కోట్లు, వచ్చేసంవత్సరం రు. 165½ కోట్లు వుంటుంది.

(పన్నుల హెచ్చింపు, తగ్గింపులకు సంబంధించి ఆర్థికమంత్రి ప్రసంగం విడిగా ప్రకటింపబడింది)

జెకోస్లొవాకియా మాజీ న్యాయశాఖామంత్రి ఆత్మహత్యా ప్రయత్నం

ప్రేగ్, ఫిబ్రవరి 29 : జెకోస్లొవాకియా మాజీ న్యాయశాఖామంత్రి డా॥ ప్రొకోప్ డ్రిటినా తలమీద వాటమైన గాయాలయి, ప్రేగ్ శివారులలో ఉన్న తన ఇంటి కిటికీ కింద పడివుండగా పోలీసులు చూసి వెంటనే ఆయనను ఆసుపత్రికి చేరవేశారు.

లండన్లో ... [illegible]



తిక్కన షష్టిపూర్తి

చిత్రపటం ఆవిష్కరిస్తూ పింగళి లక్ష్మీకాంతంగారి ప్రశంస

భీమవరం, ఫిబ్రవరి 26: ఆంధ్ర సుప్రసిద్ధ చిత్రకారుడు శ్రీ అంకాల వెంకట సుబ్బారావుగారు చిత్రించిన మహాకవి తిక్కన చిత్రపటమును ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రధానాంధ్రాచార్యుడు శ్రీ పింగళి లక్ష్మీకాంత కవిగారు స్థానిక కళాశాలలో ఆవిష్కరించిరి. లక్ష్మీకాంతంగారు తిక్కననుగూర్చి ఇట్లు ప్రశంసించిరి. తిక్కన గొప్ప యుద్ధవీరుడు. చక్కని రాజ్యాంగవేత్త. సాటిలేని కవీశ్వరుడు. తిక్కన నాటి కాలములో మతద్వేషము పెచ్చు పెరగ... మహాత్ముడు ఎంత ఆవేదన పడెనో తిక్కనయూ అంత ఆవేదన పడి మత సామరస్యమునకై పాటుపడ ప్రయత్నించెను. ఆకాలములో వీర శైవ మతము వైష్ణవమతము ప్రబలములై యుండి ఒకటి నొకటి దూషించుకొనుచుండ హరిహర నాథుని ఏక విగ్రహము చేయించి ప్రతిష్ఠాపించెను. ఘోరీ మహమ్మద్ ... ఉత్తర హిందూస్థానమున పట్టుబడి సంపాదించి వింధ్య పర్వతములు దాటి దక్షిణమునకు వచ్చుటకు ప్రయత్నించగా ... తిక్కన ఆ ప్రభువులను ఐక్యపరచు ... ప్రయత్నము ఆంధ్ర బిడ్డలను కాపాడెను. తన జీవితానుభవాలను తీసుకొని వ్యాసమహాకవి సంస్కృతమున రచించిన మహాభారతమును తన 60 వ సంవత్సరమున ఆంధ్రీకరించి ఆంధ్రులకు సమర్పించెను. అట్టి మహాపురుషుని చిత్రమును ప్రజలకు ఎరుకపరచినందులకు శ్రీ అంకాల సుబ్బారావుగారు ధన్యులు.

శ్రీ అంకాల వెంకటసుబ్బారావుగారు చిత్రకళను గూర్చి చెప్పిరి. కళాశాల ప్రధానాచార్యుడు శ్రీ ... గారు వెంకట సుబ్బారావుగారిని గూర్చి చెప్పిరి. కాలేజి విద్యార్థులు రూ 116 లు ఒక కాస్కెట్‌లో ఉంచి సుబ్బారావుగారికి బహూకరించిరి. శ్రీ లక్ష్మీకాంతంగారు సుబ్బారావుగారిని తిరుపతి వెళ్లి అక్కట ఉన్న ఆంధ్ర చక్రవర్తి కృష్ణదేవరాయల విగ్రహమును చూచి చిత్రించి ఆంధ్రదేశమునకు సమర్పించవలసినదిగా కోరిరి.

(స్వ. వి.)

పొన్నేరితాలూకా ఆహారసంఘ సమావేశం

పొన్నేరి, ఫిబ్రవరి 24: పొన్నేరి తాలూకా ఆహారసంఘ సమావేశము నేడిచ్చట జరిగెను.

ఆరణి, గుమ్మిడిపూడి, ఆరంబాక్కం, చింతపూడి, కారిపాకం గ్రామములలో విద్యుచ్ఛక్తి అమర్చుటకు చాకలిపేట యేర్పాటు చేయవలెనని ఒక తీర్మానము చేసిరి.

నీటి ఇంజనులకు ఆయిలు తగినంత సప్లయి చేయవలెననియు, విద్యుచ్ఛక్తిని సప్లయి చేయించి వ్యవసాయమున ఉపయోగింప చేయవలెననియు, వ్యవసాయశాఖ వారి నిబంధనల బండికట్లు తేవుకనుక తమ ఐదువందలజతల బండికట్లు తాలూకాకు సప్లయి చేయవలసిందని ప్రభుత్వమునుకోరుచు తీర్మానించిరి.

రా. స్వ. సం. డిటెన్యూలకు జామీను నిరాకరణ

ఏలూరు, ఫిబ్రవరి 24: రాష్ట్రీయ స్వయంసేవకసంఘముతో సంబంధము కలవారిని ప్రజారక్షణ చట్టముక్రింద డిటెన్యూ చేయబడిన సి. జగన్నాథాచారి, గో. వెంకటేశ్వర్లు, డి. ఎస్. సుబ్రహ్మణ్యంగార్లను జామీనుమీద విడుదల చేయవలసినదని దాఖలు చేయబడిన జామీనుపిటీషను ఈరోజు జిల్లాజడ్జి శ్రీ ... చంద్రరావు నాయుడుగారు కొట్టివేసిరి. ప్రజారక్షణచట్టముక్రింద రాష్ట్రప్రభుత్వానికిగాని, వారి అధికారం పొందినవారికిగాని, విశ్వాసమైనా స్పందించే అధికారం ఉన్నదనీ, ఈ వ్యవహారంలో సాధారణ కోర్టులు క్రిమినలు ప్రొసీజరు కోడుక్రింద జోక్యం తీసుకొనుటకు వీలులేకుండా కూడా ఏర్పరచిరని ఈ పరిస్థితులలో జిల్లా మేజస్ట్రేటుగారి ఉత్తర్వులతో ఏవిధమైన జోక్యము కల్పించుకొనే అధికారం తమకు లేదని వారు తీర్పులో చెప్పిరి.

(స్వ. వి.)

పెన్నా-కృష్ణ ప్రాజెక్టు గురించి ఉపన్యాసం

పెన్నా-కృష్ణ ప్రాజెక్టును గురించి ... వెంకటాచారిగారు నెల్లూరులో వినాయక ... హాలులో 7 వ తేదీన ఉదయం 10 ఘంటలకు జరుగు సభలో ఉపన్యసించి అమెరికాలోని పెద్ద ఆనకట్టలు కట్టు పద్ధతిని ఫిలింద్వారా చూపుతారు.

శ్రీ భక్తవత్సలంగారు సభను ప్రారంభిస్తారు.

6 వ తేది సా॥ 5 ఘంటలకు నెల్లూరు జిల్లా డెవలప్‌మెంటు బోర్డు జెనరల్‌బాడీ సమావేశం నెల్లూరులో శ్రీ వెన్నెలకంటి రఘురామయ్యగారి ఇంటియందు జరుగును.

విద్యార్థులకు హితవు

కుల, మత భేదాలను నిర్మూలించండి

చెన్నపట్నం, ఫిబ్రవరి 28: ప్రజాక్షేమ వ్యతిరేకమైన, కులమతభేదాల్ని కల్పిస్తూ విద్యావ్యాపి తక్కువగానున్న మనదేశంలో అలాంటి భేదాలు ప్రజల్లో ప్రచారం ఆవటం చాలా తేలిక. ప్రజలు కొట్లాడుకుంటుంటే చూసి సంతోషించేది లాభాల్ని పొందేది ప్రజా వ్యతిరేకులైన కొందరు పెట్టుబడిదారులు మాత్రమే. ప్రజోద్యమాలని ఏదోవిధంగా దుష్కార్య క్రమాల్లోకి మార్పించటం పెట్టుబడిదారులకు, కొందరు భాగ్యవంతులకు పరిపాటి. ప్రజలు అలాంటి మోసానికి లోనుగాకుండా, వారికి కుల, మత భేదాలులేని ఆర్థిక సమానత్వముకల సాంఘికవ్యవస్థను నిర్మించటానికి విద్యార్థులు పాటుపడాలని శ్రీ అల్లూరి సత్యనారాయణగారు మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి ఆంధ్రభాషాభిరంజని సంఘపు అంత్యోత్సవానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

శ్రీమతి రాజ్యలక్ష్మి ప్రార్థనచేసిన తరువాత సంఘ కార్యదర్శి శ్రీ రంగారావు అతిథుల్ని ఆహ్వానించారు. ఆంధ్రోపన్యాసకులు శ్రీ ప్రొఫెసర్ కార్యక్రమానికి ... శ్రీ సత్యనారాయణగారిని, సభ ... ఆన్మెరం జస్టిస్... విద్యార్థులకుపరిచయం చేశారు. భాషాభిరంజనీ అధ్యక్షుడు శ్రీ జి శ్రీరాములు సంవత్సర నివేదికను చదివారు.

శ్రీమతి రాజ్యం సిన్హా మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా మధ్యతరగతికి చెందినవారన్నారు. మధ్యతరగతి వారికి బాధ్యత ఎక్కువ. దేశపు కార్యక్రమాల్ని ... ఒంలోనూ, భవిష్యత్తును నిర్ణయించటంలోనూ మధ్యతరగతివారి బాధ్యత అధికం. జాతీయ పోరాటంలో మధ్యతరగతివారే ఎక్కువగా పాల్గొన్నారు. కాని జాతీయ సమరవిజయాన్ని అనుభవించటం మాత్రం భాగ్యవంతులకు అబ్బింది. జాతీయ ప్రభుత్వంలో శ్రీ షణ్ముగంచెట్టిలాంటివారికి స్థానాలు లభించటం మనకు సిగ్గుచేటు. అనేక త్యాగాలు చేసి, కష్టాలుపడిన విద్యావంతులు ఎందరో ఉండగా, దేశాభ్యుదయానికి ఏమీ చేయని పెద్దలు నేడు మనకు మంత్రులైనారు. ప్రజల్లో మత, కుల విద్వేషాల్ని వ్యాప్తిచెయ్యటం కొందరు భాగ్యవంతులకు లాభకరం. కాని కులం, మతంమూలాన ప్రజల నిత్యజీవనంలో ఎలాంటి భేదాలూ ఏమీ ప్రత్యేకం లేవు. ఒక పేదముస్లింకు, పేద హిందువుకు భేదమేముంది? జమీందారీ బిల్లుమూలాన అన్ని మతాలవాళ్ళూ, కులాలవాళ్ళూ లాభం పొందుతారు. జాతీయను పదను సమష్టి భాగ్యతతో అందరూ అనుభవించవచ్చు. విద్యార్థులు ఈ కుల మత భేదాలను నిర్మూలించి, ఆర్థిక సమానత్వానికై పాటుపడాలని శ్రీమతి రాజ్యం అన్నది.

శ్రీ సత్యనారాయణ మాటలాడుతూ విద్యార్థులంతా హిందీని నేర్చుకోవాలన్నారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం వెనకపడితే, స్వరాజ్యం కోసం ఇన్ని త్యాగాలు చేసిన ఆంధ్రులు ఊరుకోబోరు. అందరూ రాష్ట్రసంపాదనకోసం ఆందోళన చేయటానికి సిద్ధంగా ఉండాలి. ప్రతి తెలుగు విద్యార్థి తెలుగు సంఘంలో, సాహిత్యంలో సంస్కరణలను తెచ్చినవారినిగురించి తెలుసుకోవాలి. ప్రతి తెలుగు విద్యార్థి కనీసం వీరేశలింగంగారి చరిత్ర వారి రచనలను చదవాలని శ్రీ సత్యనారాయణగారన్నారు.

శ్రీ సీతారామయ్యగారు గాంధీజీ మీద పాటలు పాడిన తరువాత, "జై తెలంగాణా" ... నాటిక విద్యార్థులు ప్రదర్శించారు.

శ్రీ రంగారావు వందనాలతో కార్యక్రమం ముగిసింది.

తెనాలి పురపాలక సంఘ సమావేశము

తెనాలి, ఫిబ్రవరి 25: తెనాలి పురపాలక సంఘ సమావేశము నిన్న మధ్యాహ్నం శ్రీ రావి సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగినది. పబ్లిక్‌వర్క్సు కమిటీకి కాంగ్రెసుపార్టీ సభ్యులు సూర్యదేవర వెంకటప్పయ్య, రావి వెంకటసుబ్బయ్యగార్లు పోటీచేసిరి. కమ్యూనిస్టులు పోటీలో లేకపోవడంగా నుండిరి. కాంగ్రెసు పార్టీ అధికార సభ్యుడు వెంకటప్పయ్యగారికి 6 ఓట్లు, వారితో పోటీచేసిన వెంకటసుబ్బయ్యగారికి 17 ఓట్లు వచ్చినవి. మిగతా కమిటీల సభ్యత్వముకు స్వతంత్ర పార్టీ సభ్యులే పలువురు ఎన్నిక అయిరి.

(స్వ. వి.)

తాడేపల్లిగూడెంలో తమిళ మునిసిపల్ హోటలు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 26: ఈ ఊరి పోస్టాఫీసులో తమిళం అచ్చువేసిన మనియార్డరు ఫారములుపయోగిస్తున్నారు. ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు.

(స్వ. వి)

అంధ్ర వ్యవకల పరిషత్తు

ఏలూరు మునిసిపాలిటీ విరాళం

ఏలూరు ఫిబ్రవరి 25: పురపాలక సంఘమువారు 'ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు రు 500/- హిందూ యువజనసంఘ గ్రంథాలయమునకు రు 200/- ఏలూరు కాలేజీ ఆంధ్ర వారోత్సవములకు రు 100/- తణుకు బాలసరస్వతీ సమాజమునకు రు 50/- బందరు ఆజాద్ బాలికాపాఠశాలకు రు 50/- బెజవాడలో శ్రీ ప్రకాశం పంతులుగారి కంచు విగ్రహ ప్రతిష్ఠాపనకు రు 300/- గుంటూరు కాకదానికేతన అనకు రు 100/- విరాళములు మంజూరు చేసిరి.

పెద్దబజారుకు 'గాంధీ బజార్' అనీ పెద్దబజారు కూడలికి "గాంధీచౌకు" అనీ పేరిడుటకు తీర్మానించిరి.

తమ్మిలేరు వరదలవలన కట్టలు పడు... వాటిల్లుచున్న నష్టము నివారించుటకు తగు మార్గములు సూచించే నిమిత్తమొక ఉప సంఘమును నియమించిరి.

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్ ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్ డిక్షన్

ఓ. పి. నెం 44 ఆఫ్ 1948.

1913 ఇండియన్ కంపెనీస్ ఆక్టు విషయములోను, శ్రీ సరస్వతీ మోటార్ ట్రాన్సుపోర్టు కంపెనీ లిమిటెడ్ (అండర్ లిక్విడేషన్) విషయములోను

పిటీషనరు: శ్రీ సరస్వతీ మోటార్ ట్రాన్సుపోర్టు కంపెనీ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్)

ఇందుమూలమున తెలియజేయున దేమనగా: పై కంపెనీ మూలధనమును రు. 2,78,800 నుండి రు. 1,65,250 లకు తగ్గించుచు చేసిన కంపెనీవారి తీర్మానమును ధృవపరచవలసినదిగా కోరుచు, మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరువారికి పిటీషను దాఖలుచేయగా, 1948-వ సం॥ ఫిబ్రవరి 16-వ తేదీనాటికి కంపెనీతాలూకు అప్పులు కొమ్ములను విచారించుటకు జడ్జీగారిచే డైరెక్టు చేయబడినది. సదరు తేదినాటికి క్రెడిటర్లుగా కంపెనీవారు అంగీకరించిన వారి జాబితా బెజవాడలోని కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందు గాని, కంపెనీ అడ్వొకేటుగారైన మద్రాసు, హైకోర్టు నెం 21 రూములోని శ్రీ ఎన్. వి. బి. శంకర రావుగారి ఆఫీసు నందుగాని, రు 1/- రుసుము చెల్లించి, ఆఫీసు వేళలలో ఎప్పుడైనను తనిఖీ చేసుకొనవచ్చును.

ఎవరైనను సదరు తేదీనాటికిన్ని, తరువాతను తాను కంపెనీ క్రెడిటరుగా మన్నానని క్లెయిము చేయుచు, సదరు జాబితాలో నపేరు ఉదహరింప బడక, ఆ విధముగా ఉదహరింపబడ గోరుచోసెడల, 1948-వ సం॥ మార్చి 23-వ తేదీలోగా తనపేరు, అడ్రెసు, క్లెయిము వివరములు, తన అడ్వొకేటు పేరు, అడ్రెసు, తన సంతకముతో దాఖలు పరచెను. అందుకు తప్పినయెడల, సదరు ఉద్దేశించిన మూలధనము తగ్గింపును అతడు ఆక్షేపించుటకు వీలులేదు.

ఈ 1948-వ సం॥ ఫిబ్రవరి 26-వ తేది.

ఎన్. వి. బి. శంకరరావు

కంపెనీ తరపు అడ్వొకేటు.

రూము 21, హైకోర్టు, మద్రాసు

టెండరు

పశువులమేత సప్లయి చేయుటకు

ఇందుమూలమున తెలియపరచున దేమనగా, 1948-49 అఫిషియల్ సాలుకు పశువులమేత సప్లయి చేయుటకు 1948 మార్చి 6-వ తేదీ శనివారము సా॥ 3 గంటలవరకు సరువ సంతకము దారుచే సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. చెంగల్పట్టు జిల్లా, పొన్నేరి తాలూకా, కంబాక్కం రిజర్వు ఫారెస్టులో నెం 40 రు కంచెవద్ద సన్న మద్రాసు సిటీ తాలూకు ఎండిపోయిన అడవి పరిరక్షణ (salvage) ప్రణాళికకు ఈ మేత సప్లయి చేయవలెను. నిరువ సంతకముదారు వద్ద రు.1/- చెల్లించి, టెండరు వివరములు, షరతులు తెలుపు టెండరు నోటీసు, కావలసిన సరుకు షెడ్యూలుతో టెండరు ఫారము, పొంద వచ్చును. ఈ సొమ్ము ఎటువంటి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

(సం) కే పి దొరైసామి,

డిస్ట్రిక్టు సహకారి ఆఫీసరు,

86, వెంకటేశ పెరుమాళ్ వీధి,

పెరుమాళ్ పేట, పెద్దపోస్టు, మద్రాసు 7.

Edited, Printed & Published by S. Sambu Prasad at the Andhra Patrika Press, No. 7. Thambu Chetty St. Madras.

జేలం నోటీసు

కాకినాడ జిల్లాబోర్డాఫీసు, కాకినాడ

తూర్పుగోదావరి జిల్లాబోర్డు యాజమాన్యములో నున్న సత్రములు, పేవారకాలువ ఫెర్రీలు ... 1-4-48 తేదీ లగాయతు 31-3-1953 తేదీ ఆఖరుకు అయిదు సంవత్సరములకు గుత్త ఇచ్చుటకు ఈ 3-48 తేదీ లగాయతు వేలం వేయబడును.

భూములు ... వేలంపాట ... 1948 ... జరుగును ... వివరములు జిల్లాబోర్డు ఆఫీసులో తెలియగలవు.

(సం) జె. రామారావు, బోర్డు ప్రెసిడెంటు ఆఫీసరు.